# కంటి నిండా నిద్ర లేదు..?

డైలీ హెల్త్ డైరీ

హోమియో...



డాక్టర్ రాజశేఖర్,
ష్యూర్‌కేర్ హోమియోపతి

నా వయసు 70. ఎనిమిదేళ్ల క్రితం నాకు బైపాస్ సర్జరీ అయింది. నిద్రలేమి వల్ల డాక్టర్ సూచనల మేరకు పదేళ్లుగా నిద్రమాత్రలు వాడుతున్నాను. అప్పటికీ నిద్రరాకపోవడం వల్ల డాక్టర్‌గారు పవర్ పెంచి ఇచ్చారు. అయినా గానీ రోజుకు రెండుమూడుగంటలకు మించి నిద్ర పట్టడం లేదు. నాకు షుగర్ లేదు, బీపీ ఉంది. మాత్రలు వాడుతున్నాను. గుండెజబ్బుకు సంబంధించిన మాత్రలు కూడా రెగ్యులర్‌గా వాడుతున్నాను. దయచేసి నా నిద్రలేమి సమస్యకు పరిష్కారం చెప్పగలరు.

– చిన్న బసవయ్య, ఆదోని

నిద్రలేమి వంటి సమస్యలకు కారణాన్ని తెలుసుకుని రోగి మానసిక, శారీరక స్థితిగతులను పరిగణనలోకి తీసుకుని హోమియో మందులు ఇవ్వవలసి ఉంటుంది. తాత్కాలిక పరిష్కారానికి పాసిఫ్లోరా మదర్ టింక్చర్‌ను 10–15 చుక్కలు గోరువెచ్చని నీటిలో కలుపుకుని రాత్రి పడుకునే ముందు తాగండి. శాశ్వత పరిష్కారానికి హోమియో వైద్యుని ఆధ్వర్యంలో వాడితే సమస్య పూర్తిగా నయమవుతుంది.

నా వయసు 27. ఇటీవలే వివాహమైంది. సెక్స్‌లో పాల్గొన్నప్పుడు కొన్ని సెకండ్లలోనే స్ఖలనం అవుతోంది. దాంతో మేమిద్దరం అసంతృప్తి పడవలసి వస్తోంది. దయచేసి నా సమస్యకు పరిష్కారం చెప్పగలరు.

– నివాస్, వైజాగ్

మీరు మ్యూరాపోమా మదర్ టింక్చర్‌ను రోజుకు 2, 3 సార్లు 10– 20 చుక్కలు గోరువెచ్చని నీటిలో వేసుకుని తాగండి. సమస్య చాలా వరకు పరిష్కారమవుతుంది. దీనివలన ఏ విధమైన సైడ్ ఎఫెక్టులూ లేనప్పటికీ ఒకసారి మానసికంగా మీలో శీఘ్రస్ఖలనం కాదని నమ్మకం కుదిరాక మందు వాడకం మెల్లగా తగ్గించండి.



నాకు పెళ్లయి రెండు నెలలు. నా భార్య శారీరకంగానూ, మానసికంగానూ చాలా దృఢంగా ఉంటుంది. కానీ సెక్స్ విషయానికొచ్చేసరికి భయపడుతుంది. యోని చాలా సెన్సిటివ్. నొప్పి భరించలేను అంటుంది. యూరిన్ కల్చర్ చేయిస్తే ఎలాంటి ఇన్ఫెక్షన్లూ లేవన్నారు. ఈ సమస్యకు హోమియోలో ఏమైనా మందులు ఉంటే సూచించగలరు.

– శామ్యూల్, అవనిగడ్డ

కొందరు స్త్రీలలో యోని చాలా సెన్సిటివ్‌గా ఉండటం సహజమే. మీ భార్యను ప్లాటినా 200 పొటెన్సీలో వారానికి ఒక డోసు వాడుతూ రోజూ రెండుపూటలా సాక్రమ్ లాక్టిస్ నెలరోజుల వరకు వాడండి. సమస్య చాలావరకు నయమవుతుంది.

నాకు ఇరవై ఏళ్లు. దాదాపు ఏడెనిమిదేళ్లుగా చర్మానికి సంబంధించిన సమస్య ఉంది. దానికోసం రకరకాల మందులు వాడాను. అలోవెరా గుజ్జు పూశాను. కాని ఫలితం కనిపించలేదు. దురద ఉండదు కానీ పొడలు పొడలుగా అసహ్యంగా కనిపిస్తుంది. దీని నివారణకు హోమియోలో ఏదైనా మందు ఉంటే చెప్పగలరు.

– శశికాంత్, నల్లగొండ

ఇటువంటి సమస్యలకు హోమియోలో కాన్‌స్టిట్యూషనల్ పద్ధతిలో మాత్రమే ఫలితం ఉంటుంది. హోమియో వైద్యుని సంప్రదించడం తప్పనిసరి. ప్రస్తుతానికి సెక్యుటా 200 మందును రోజుకు రెండుపూటలా ఒక వారం రోజుల వరకు వాడండి. మార్పు కనపడుతుంది.